అబద్ధాలకు కేరాఫ్ కాంగ్రెస్

- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటితో కలిసి కొప్పుల తరపున నామినేషన్
- మంథని మండలంలో విస్తృత ప్రచారం

ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

పెద్దపల్లి/మంథని ఏప్రిల్ 25: అబద్ధాలు, అలవికానీ హామీలకు కేరాఫ్ కాంగ్రెస్ అని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నిప్పులు చెరిగారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌తో కలిసి పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరపున నాలుగో సెట్ నామినేషన్‌ను గురువారం ఆర్వో ఆఫీసులో రిటర్నింగ్ ఆఫీసర్ ముజామ్మిల్‌ఖాన్‌కు సమర్పించారు. మంథని మండలం చిన్న ఓదాల, గోపాల్‌పూర్ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కొప్పుల సభలకు ఉప్పెనలా తరలివస్తున్న జనాలను చూస్తే ఆయన విజయం ఖాయమైందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్‌కు పథకాలు గుర్తుకువస్తాయన్నారు. కోరుకంటి మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన సమయంలోనే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయమైందన్నారు. సింగరేణి కార్మికుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా కొప్పుల ఈశ్వర్ ప్రజలకు అనేక సేవలు చేశారని గుర్తు చేశారు.

మోసం చేసిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పాలి

- పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యరి కొప్పుల ఈశ్వర్
- ఓదెలలో కార్నర్ మీటింగ్
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన

ఓదెలలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న కొప్పుల ఈశ్వర్, చిత్రంలో దాసరి మనోహర్‌రెడ్డి

ఓదెల ఏప్రిల్ 25: అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలని బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం ఓదెల చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణను సాధించడమే గాకుండా ముఖ్యమంత్రిగా దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. 24 గంటల కరెంట్, సాగు, తా గు నీటికి ఇబ్బందులు లేకుండా, గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన సదుపాయాల కల్పన, కుల వృత్తులకు ఆదరణ కల్పిస్తే అధికారం చేపట్టిన కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శించారు. రైతు బంధు పూర్తిగా వేయలేదని, రుణ మాఫీ కోసం సీఎం రేవంత్‌రెడ్డి మో సపు మాటలు చెబుతున్నట్లు ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్ని విధాల అన్యాయం చేసిన పార్టీకి ఓటు వేయవద్దని కోరారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి..

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 10 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని వివరించారు. గతంలో మానేరు వాగు ఇసుక క్వారీలను తాను గెలిపిస్తే బంద్ చేయిస్తానని తెలిపిన ఎమ్మెల్యే వాటిని ఎందుకు మూయించడం లేదో ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఓదెలకు వచ్చిన ఈశ్వర్‌కు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యు డు బోగె సదానందం బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ గంట రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు, వైస్ఎంపీపీ జీల తిరుపతి, నాయకులు ఆరెల్లి మొండయ్యగౌ డ్, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కనికిరెడ్డి సతీష్, మ్యా డగోని శ్రీకాంత్, పోలోజు రమేష్, బండారి ఐలయ్య, పాకాల సంపత్‌రెడ్డి, మడ్డి శ్రీనివా స్, రౌతు జలపతి, ఐరెడ్డి కిషన్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, గొర్ల కుమార్, ఇంద్రారెడ్డి, బోడకుంట నరేష్, పోలపెల్లి బుచ్చిరెడ్డి, రేగుల తిరుపతి, మద్దెనవేని రవి, చింతం మొగిలి, బుద్దె కుమార్, వెంకటస్వామి ఉన్నారు.

28న ప్రవేశ పరీక్ష

పెద్దపల్లి, ఏప్రిల్25: మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ బీసీ గు రుకుల జూనియర్ కళాశాలలు, బీసీ , ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఈనెల 28న నిర్వహించే ఆర్జేసీ సెట్, ఆర్డీసీ సెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఏఎంజీపీ టీబీసీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్‌సీవో ఎం గౌతమ్‌కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్, జగిత్యాల, రాజ న్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12. 30 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు గంట ముందే సెంటర్లకు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్లను https//: mjptbc wreis. telanga na.gov.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చునని సూచించారు.

ధర్మారం సర్వసభ్య సమావేశం వాయిదా

ధర్మారం,ఏప్రిల్ 25: నేడు జరగాల్సిన ధర్మారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. సమావేశానికి ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. అయితే కోరానికి సరిపడా సభ్యులు రాలేదు. దీంతో సమావేశాన్ని వాయిదా వేశామని ఎంపీపీ తెలిపారు.

మేడే పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ఏప్రిల్ 25: మేడే 138వ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో పదేళ్ల పాలనలో అనేక పరిశ్రమలను మూసేసి కార్మికుల పొట్టగొట్టిందని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యమై కేంద్రం విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈ నరేశ్, దుర్గయ్య, కొమురయ్య, రవికుమార్, రాజయ్య, మల్లేశం, సంతోష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సత్తా చాటిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్25: ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ చూపిన రామగుండం తబిత ఆశ్రమ విద్యార్థులను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అభినందించారు. గురువారం కలెక్టరేట్‌లో విద్యార్థులను సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీవో కమలాకర్, పీవోఐసీ జితేందర్, పీవోఎన్ఐసీ కనకరాజు, బీఆర్‌బీ సుగుణ, కార్యాలయ సిబ్బంది సంజీవ్ పాల్గొన్నారు

మలేరియా దినోత్సవ ర్యాలీ

ధర్మారం,ఏప్రిల్ 25: మలేరియా దినోత్సవం సందర్భంగా నందిమేడారం పీహెచ్‌సీ అధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలో ర్యాలీ తీశారు. వీధుల్లో తిరుగుతూ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో డాక్టర్లు సుస్మిత, అమర్‌నాథ్,హెల్త్ సూపర్‌వైజర్ జయ, పీహెచ్ ఎన్ విజయలలిత,హెల్త్ అసిస్టెంట్ మలేరియా నోడల్ పర్సన్ దామోదర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

120 మంది బాలికల ఎంపిక

జ్యోతినగర్, ఏప్రిల్ 25: ఎన్టీపీసీ సీఎస్ఆర్ ప్రభావిత గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో ఐదో తరగతి చదివిన విద్యార్థులకు ఎన్టీపీసీ గర్ల్స్ ఎంపవర్‌మెంట్ మిషన్ పేరిట శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు స్థానిక ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయంహాల్‌లో బుధవారం ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు యాజమాన్యం వెల్లడించింది. బేస్‌లైన్ సర్వే, మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించి మొత్తం 120 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు.

అదుపుతప్పి కారు బోల్తా

ముత్తారం, ఏప్రిల్ 25: మండలంలోని పారుపల్లి శివారులో గురువారం ఓ కారు అదుపు తప్పి బోల్తా పడ్డది. ఖమ్మం నుంచి ఓ కుటుంబం మండలంలోని ఓ శుభకార్యక్రమానికి హాజరయ్యేందుకు అడవిశ్రీరాంపూర్‌కు కారులో బయల్దేరింది. పారుపెల్లి శివారులో డ్రైవర్ సడెన్‌గా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తాపడ్డది. ఈ ఘటనలో కారులోని ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు పోలీసులకు ఈ ఘటనపై సమాచారమిచ్చారు.

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

గోదావరిఖని, ఏప్రిల్ 25: సింగరేణి ఆర్జీ-1 ఏరియా పరిధిలోని సంస్థ క్వార్టర్ల పక్క స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. ఆర్జీ-1లోని వంక బెండ్ దగ్గర వాటర్ ట్యాంక్ పక్కన సింగరేణి ఉద్యోగి తన క్వార్టర్ నం.డీ-439 పక్కన ఖాళీ స్థలంలో అక్రమ కట్టడం నిర్మించారన్నారు. గుర్తించిన అధికారులు, సింగరేణి యాజమాన్యం ఆదేశాల మేరకు ఇక్కడి రేకుల షెడ్‌ను వెంటనే కూల్చివేశారని చెప్పారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి, ఏప్రిల్ 25: వేసవిలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3, ఏపీఏ జీఎం సుధాకర్‌రావు యువతకు పిలుపునిచ్చారు. 18 సంవత్సరాల్లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29 నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియం (వాలీబాల్, ఫుట్‌బాల్, ఆర్చరీ, విలువిద్య) హాకీ తదితర క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. ఆసక్తి గల వా రు ఈనెల 28వ తేదీలోగా పేర్లను ఆర్జీ-3 జీఎం కార్యాలయ పర్సనల్ విభాగంలో నమోదు చేసుకోవాలన్నారు.

ఏఈపై ఫిర్యాదు

ముత్తారం, ఏప్రిల్ 25: ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్ అవినీతి అక్రమాలపై పెద్దపల్లి ఈఈకి ఫిర్యా దు చేసినట్లు మండలంలోని ఖ మ్మంపల్లికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ తెలిపారు. విచారణ జరపాలని కోరినట్లు వెల్లడించారు.

కొప్పుల విజయం సాధించాలని..

- ఖిలావనపర్తి ఆక్షీనృసింహస్వామి ఆలయంలో ముడుపు

ఖిలావనపర్తి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ముడుపు కడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం, ఏప్రిల్ 25: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఖిలావనపర్తి లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ముడుపుకట్టారు. ధర్మపురి నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఠాకూర్ రఘువీర్ సింగ్, ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ ఆలయంలో అర్చనలు చేయించి ముడుపు కట్టి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లా డుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా అపార అనుభవం ఉండి క్రమశిక్షణ కలిగిన కొప్పులకు బీఆర్ఎస్ అధినేత పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇచ్చారన్నారు. కార్మికుడి బిడ్డ అయిన కొప్పుల సింగరేణి కార్మికుల మద్దతుతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆగర్భ శ్రీమంతుడు, భూగర్భ కార్మికుడికి మధ్య ఎన్నికల పోరు జరుగుతుందని చెప్పారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొప్పులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం బుచ్చయ్యపల్లి, నర్సింహులపల్లిలో ఓట్లు అభ్యర్థించారు. పార్లమెంట్ అభ్యర్థి ఈశ్వర్ కూతురు నందిని, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు దాడి సదయ్య, మిట్ట తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు కొమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్ హనుమాన్‌సింగ్, నాయకులు కూ రపాటి శ్రీనివాస్, కనకలక్ష్మి, నళినీకాంత్, వం శీక్రిష్ణ, మల్లేశం, భారత స్వామి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో పోస్టులపై నిఘా

- రామగుండం సీపీ శ్రీనివాస్

ట్రాకింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 25: సోషల్ మీడియాలో చట్టవ్యతిరేకంగా రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్ట పరమైన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్‌ను సీపీ ప్రారంభించి మాట్లాడారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నాయకులను టార్గెట్ చేస్తూ పోస్టులు పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. జైలు శిక్ష, జరిమానాతో పాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం ఉంటుందన్నారు. సోషల్ మీడియా పోస్టులపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఇన్‌స్పెక్టర్ ముత్తి లింగయ్య, ఎస్ఐ రాజమణి, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

ముత్తారం, ఏప్రిల్ 25: మండలంలోని లక్కారం, మచ్చుపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సందర్శించారు. నిర్వాహకులతో మాట్లాడి కొనుగోళ్ల తీరును తెలుసుకున్నారు. రైతులు నిర్ణీత తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఇక్కడ డీఎం శ్రీకాంత్, తహసీల్దార్ సుమన్, వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీధర్, సంఘం సీఈవో దాసరి ప్రసాద్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

కొన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

మంథని, ఏప్రిల్ 25: కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ రైస్ మిల్లులకు తరలించాలని పెద్దపల్లి జిల్లా ఆదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ నిర్వాహకులకు సూచించారు. గురువారం మంథని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగాపురి, మంథని ఏఎంసీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. నిర్వాహకులు కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్ వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందునా రైతులు, హమాలీలు వడ దెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం శ్రీకాంత్, ఆర్డీవో హనుమా నాయక్, తహసీల్దార్ రాజయ్య, ఆర్ఐ రాజిరెడ్డి, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్..

- క్యాంటీన్లు, హోటళ్లపై దృష్టి పెట్టని బల్దియా యంత్రాగం
- కిరాణ దుకాణాల్లో నామమాత్రపు తనిఖీతో సరిపెడుతున్న వైనం

కల్యాణ్‌నగర్‌లోని ఓ షాపులో తనిఖీ చేస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ, ఏప్రిల్ 25: రామగుండం నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కొత్త కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్ నడుంబిగించారు. పారిశుధ్య విభాగం నుంచి ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి కొద్ది రోజులుగా నగరంలో విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. గోదావరిఖనిలో ప్రధాన వ్యాపార కేంద్రమైన కల్యాణ్ నగర్, మేదరిబస్తీల్లోని దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్నారు. ప్లాస్టిక్ పట్టుబడితే జరిమానాలు విధిస్తున్నారు. గురువారం కల్యాణ్‌నగర్‌లోని ఒక కిరాణ షాపులో తనిఖీ చేయగా నిషేధిత ప్లాస్టిక్ లభించగా దుకాణదారుడికి రూ.5,500 జరిమానా విధించారు. తనిఖీల్లో మధుకర్, శ్రీకాంత్, యూసఫ్, శంకర్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా బల్దియా సిబ్బంది పనితీరు ఉందన్న విమర్శ లు ఉన్నాయి. కల్యాణ్‌నగర్, లక్ష్మీనగర్, మే దరిబస్తీల్లోని దుకాణాల్లో మాత్రమే తనిఖీలు చేస్తున్న సిబ్బంది ఎక్కువ మొత్తంలో నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని వినియోగించే క్యాంటీన్లు, హోటళ్లు, కర్రీ పాయింట్లపై దృష్టిపెట్టడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్25: మండలంలోని పెగడపలిలో ఉపాధి కూలీలకు మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాతా రమేశ్ మజ్జిగ ప్యా కెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయాన్నే పనులు ముగించుకొని ఇంటికి వెళ్లాలని కూలీలకు సూచించా రు. ఇక్కడ పలువురు మాజీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

తాగునీటి కొరత లేకుండా చూడాలి

ముత్తారం, ఏప్రిల్ 25: మండలకేంద్రంలోని శ్మశానవాటిక, పల్లెప్రకృతి వనం, వాటర్ ట్యాంకులను డీపీవో ఆశాలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్‌లో పంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటికి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. ఇక్కడ ఎంపీడీవో లలిత, ఎంపీవో వేణుమాధవ్ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన సీఎండీ

ప్లాంట్ సందర్శనకు బోటులో వెళ్తున్న సీఎండీ బలరాం

జ్యోతినగర్, ఏప్రిల్ 25: ఎన్టీపీసీ రిజర్వాయర్‌లోని 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను గురువారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సందర్శించారు. బోటులో వెళ్లి పరిశీలించారు. దేశంలోని అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ నిర్మించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎన్టీపీసీ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఎన్టీపీసీ ఉన్నతాధికారులతో జరిగి సమావేశంలోతెలంగాణ ప్రాంత బొగ్గు అవసరాలు, సరఫరా స్థితిగతులనపై చర్చించారు. నిరంతరం బొగ్గు సరఫరాకు పూర్తి సహకారం సింగరేణి నుంచి ఉంటుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్టీపీసీకి హామీ ఇచ్చారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేధార్ రంజన్‌పాండు, జీఎంలు తదితరులు ఉన్నారు.

సకాలంలో నివేదికలు సమర్పించాలి

- పెద్దపల్లి లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీశ్ గుప్తా

అధికారులతో సమీక్షిస్తున్న రావీశ్‌గుప్తా

.పెద్దపల్లి, ఏప్రిల్25: లోక్ సభ ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీశ్ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారంకలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్ నైరంతర్యా, పోలీస్ పరిశీలకుడు మనీశ్ దరి, రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్, రామగుండం సీపీ శ్రీనివాస్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు వార్తా పత్రికలలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తల వివరాలు, సీ విజిల్, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, ఎన్నికల తనిఖీలలో చేస్తున్న జప్తు వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ ఫోన్ అనుమతి ఉండదని, పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించ డానికి వీలులేదన్నారు. రాజకీ య పార్టీల స్టార్ క్యాంపైనర్లు పర్యటించే సమయంలో వీడియో బృందాలతో పాటు అధికారులు తప్పనిసరిగా వెళ్లాలని, ప్రచారంలో ఏ దైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే వెంటనే స మాచారం అందించాలన్నారు. వ్యయ పరిశీలకుడు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ, అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, నగదు, ఆభరణాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు అందించాలన్నారు. రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 15 లక్షల 92 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని తెలిపారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన, పెద్దపల్లి అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్‌లాల్, జగిత్యాల, మంచిర్యాల అడిషనల్ కలెక్టర్లు, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, హనుమా నాయక్, ఏసీపీలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

బీజేపీలో వర్గ విభేధాలు

అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో తన్నుకున్న కార్యకర్తలు

బీజేపీ అభ్యర్థి నామినేషన్ సందర్భంగా ర్యాలీలో తన్నుకుంటున్న కార్యకర్తలు

పెద్దపల్లి, ఏప్రిల్ 25(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ నామినేషన్ ర్యాలీ గందరగోళంగా సాగింది. నామినేషన్ల చివరి రోజు గురువారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి కలెక్టరేట్ దాకా ర్యాలీగా బయలుదేరారు. అయితే పెద్దపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్ వేర్వేరు వర్గాలుగా కొనసాగుతున్నారు. అయితే ర్యాలీ ప్రారంభం సందర్భంగా అంతా అక్కడికి చేరుకున్నా ప్రచార రథంపైకి మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్యను పిలవలేదు. దీంతో వారి అనుచరులు రథాన్ని ఆపారు. గుజ్జుల, కాసిపేటలను ఎందుకు పిలవడం లేదంటూ అడ్డం తిరిగారు. దీంతో కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. నలుగురు కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. పిడిగుద్దులు గుద్దుకుంటూ, ఒకరినొకరు తన్నుకున్నారు. దీంతో జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి వెంటనే మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్యలను రథంపైకి పిలిచారు. అయినా గొడవ సద్దుమనగ లేదు. సునీల్‌రెడ్డి రథంపై నుంచి కిందికి వచ్చారు. గొడవ ఎందుకు..? అందరం కలిసి పనిచేద్దామని చెప్పే ప్రయత్నం చేయగా కార్యకర్తలు ఆయనపై మండిపడ్డారు. రథంపైకి ముందుగానే ఎందు కు పిలవలేదని వాగ్వాదానికి దిగారు. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది.

తాగునీరందించండి మహాప్రభో!

పారుపల్లిలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ముత్తారం, ఏప్రిల్ 25: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లిలో తాగు నీటి కోసం తండ్లాడుతున్నారు. మండుతున్న ఎండలతో తాగేందుకు గుక్కెడు నీరు లేక ఎస్సీ, ఎస్టీ కాలనీవాసులు గోసపడుతున్నారు. గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామంలో తాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నాలుగు మోటార్లకుగాను ఒకే మోటరు ద్వారా నీటిని సరఫరా చేయడంతో ఆ కాలనీలకు నీరందడం లేదని వాపోతున్నారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెత్తకు నిప్పు పట్టడంతో భూమిపై ఉన్న పైపులు కాలిపోయాయని, పది రోజుల నుంచి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామని మండిపడుతున్నారు. ప్రస్తుతం నీటి ఎద్దడి కారణంగా వ్యవసాయ బావుల నుంచి కూడా నీటిని తెచ్చుకునే పరిస్థితి లేదని చెబుతున్నారు. ఈ సమస్యను అధికారులకు చెప్పుకున్నా పరిష్కారం కావడం లేదని, తమను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని, లేదంటే ఖాళీ బిందెలతో మండల కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

శ్రమకు తగిన వేతనం చెల్లించాలి

జ్యోతినగర్, ఏప్రిల్ 25: రామగుండం ఎన్టీపీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం శ్రమకు తగిన వేతనం చెల్లించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు కార్మికులకు మేలు చేస్తున్నదని చెప్పారు. వారసత్వ ఉద్యోగాలు, గేట్‌పాస్‌ల జారీలో పోలీసు విచారణ, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, నేతలు వివేక్ వెంకటస్వామి, ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసీఫ్‌పాషా, కార్పొరేటర్ సుజాత ఉన్నారు.